## విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్

**పత్రికా ప్రకటన** **తేది.29-07-2017.**

## మరో 12 మందిని అదుపులోనికి తీసుకున్న మహిళా రక్షక్ బృందాలు

నగరంలో మహిళలు స్వేచ్ఛగా తిరగాలనే ఉద్ధేశంతో, మహిళలపై ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్ధేశంతో విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు ది.25.01.2017న మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఈవ్‌టీజింగ్ జరిగే ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. అనంతరం పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి వివరించి వారికి కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుంది.

ఈ క్రమంలో బాగంగా ఈ రోజు అనగా ది.29.07.2017న 12 మంది ఈవ్‌టీజర్స్‌ను అదుపులోకి తీసుకుని వారికి వ్యాస్ కాంప్లెక్స్‌లోని ట్రాఫిక్ కాన్ఫరెన్స్ హాల్‌నందు ట్రాఫిక్ ఎ.డి.సి.పి శ్రీ టి.నాగరాజు గారి ఆధ్వర్యంలో మహిళా మండలి మరియు మహిళా మిత్ర సభ్యులతో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

---xx---